31వ వసంతంలోకి
# చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
గురువారం 25 సెప్టెంబర్ 2025 పేజీలు : 8

## గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

- సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం
- రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 24 :** రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, సీఎం సహాయనిధి నిరుపేదలకు వరమని రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బుధవారం పెగడపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండలానికి చెందిన 75 మంది లబ్దిదారులకు మంజూరైన రూ.16,97,500 విలువ గల చెక్కులను అధికారులు, స్థానిక నాయకులతో కలసి లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి 2లో

### తుపాకీ ఎత్తింది పెద్దపల్లిలో...

# నేలకొరిగింది అబూజ్మాడ్!





- -బస్తర్ తొలి గోపన్న..మావో సీసీ అభయ్.!!
- -ఐటిఐ సత్తెన్న 45 ఏళ్ల విప్లవ పోరాటచరిత్ర
- -నేడు సిరిసిల్ల జిల్లాలో అంతిమ వీడ్కోలు యాత్ర

**చురకలు ప్రతినిధి జగిత్యాల, సెప్టెంబర్, 24:** ఈ ఊరికి నే భూస్వామినిరా ..ఈ ఊరుకు నే పట్వారినరా ..నాపేరే వెంగళరావునురా అంటూ జనాన్ని పీడించే పట్వారీ పాత్రలో విధి నాటకంలో నటించిన ఐటీఐ సత్యనారాయణ రెడ్డి గురించి పెద్దపల్లి పల్లెలు గుర్తు చేసుకుంటూన్నాయి.గ్యాంగోళ్ల మండిమేము బాబు,గరిబొల్ల మండి మేము బాబు మీ రెక్క బొక్క నొయ్యకుండా చుక్కు చెమట ఓడవకుండా అంటూ విప్లవ రాడికల్స్ రగల్ జెండా పాటలందుకున్న కడారి సత్తన్న ఐటిఐ సత్యన్నను తల్బు కొనిరింగుల జుట్టు,అమాయకపు చూపు అని ఆయనతో కలిసి ఉన్న ఆ బంధం గురించి సీనియర్ జర్నలిస్ట్ కోల లక్ష్మణ్ వివరించారు ఆయన పెద్దపల్లి తొలి పోరు పిడికిలి -కోటన్న దేవన్న పోరు స్ఫూర్తి అందుకున్నారు కుక్కల గూడూరు పోరు సై రన్ అందుకొని దొరల గడీల దాడిలో ముందడుగు వేసిన సందర్భాలను సీనియర్ జర్నలిస్ట్ కోల లక్ష్మణ్ పాటు మాజీ సహచరులు గుర్తు చేశారు. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు దారి సత్యనారాయణ రెడ్డి అలియాస్ కోస గోపన్న సాధు మరో కేంద్ర కమిటీ సభ్యులు రామచంద్రారెడ్డి అలియాస్ రాజు దాదా వికల్ప్ చతిస్గడ్ నారాయణపూర్ జిల్లా అంభూజ్ మాడ్ అడవుల్లో కేంద్ర మిల్ట్రీ బలగాలు చేసిన ఎన్కౌంటర్లో మృతి చెందిన సంఘటన దేశవ్యాప్తంగా సంచలనం చర్చనీయంగా మారింది.. అయితే కడారి సత్యనారాయణరెడ్డి సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం గోపాల్ రావు పల్లిలో పుట్టారు. ఎల్లారెడ్డిపేటలో పదవ తరగతి వరకు చదివి పెద్ద చదువు కోసం సత్యనారాయణ రెడ్డి పెద్ద పల్లికి చేరారు 1974 చివర ఎమర్జెన్సీ లోనే -2లో



### ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు

## మీటర్లు మంజూరు చేయాలి

- మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి



**చురకలు విలేకరి, రాయికల్, సెప్టెంబర్ 24 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల మంజూరి లబ్ధిదారుల ఇంటి నిర్మాణానికి విద్యుత్ మీటర్లు మంజూరు చేయాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. బుధవారం రాయికల్ పట్టణం పర్యటనలో భాగంగా ఇందిరమ్మ లబ్ధిదారులు తాము ఇంటి నిర్మాణం చేపడుతున్నామని విద్యుత్ మీటర్లకు దరఖాస్తు చేసుకోగా విద్యుత్ శాఖ అధికారులు ఆంక్షలు పెడుతున్నారని విద్యుత్ మీటర్ల మంజూరు చేయించాలని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మాజీమంత్రి జీవన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.సత్వరం స్పందించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి సంబంధిత జగిత్యాల జిల్లా విద్యుత్‌శాఖ ఉన్నతాధికారి సుదర్శనం,రాయికల్ విద్యుత్ శాఖ ఏఈ నవీన్‌తో చరవాణి లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల విద్యుత్ మీటర్ల సమస్యను అడిగి తెలుసుకున్నారు. నిరుపేదలైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు విద్యుత్ మీటర్ల మంజూరుకై నిబంధనలలో సడలింపుతో అర్హులైన వాళ్లకు విద్యుత్ మీటర్లు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, నాయకులు కొయ్యేడి మహిపాల్, బాపురపు నర్సయ్య,షాకీర్,బత్తిని భూమయ్య,దాసరి గంగాధర్,రాకేష్, సింగని రమేష్,రాజారెడ్డి,కొమ్ముల ఆదిరెడ్డి,ఏలేటి జలంధర్ రెడ్డి,కొత్తపెల్లి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

### పండుగలు ప్రశాంతంగా జరిగేలా

## భద్రత ఏర్పాట్లు చేయాలి

- జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్
- జగిత్యాల టౌన్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లను తనిఖీ చేసిన ఎస్పీ



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 24 :** బతుకమ్మ, దసరా, దీపావళి పండుగలు ప్రశాంతంగా జరిగేలా భద్రత ఏర్పాట్లు చేయాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అధికారులకు సూచించారు. బుధవారం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆకస్మికంగా జగిత్యాల పట్టణ, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో నిర్వహిస్తున్న రికార్డులు, కేసు డైరీలను, రిజిస్టర్ లను పరిశీలించి, రికార్డులన్నీ సక్రమంగా నిర్వహిస్తున్నారా లేదా అని చెక్ చేసి పోలీస్ స్టేషన్లో సిబ్బంది యొక్క పనితీరును తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ లో ఉన్న పెండింగ్ కేసులు అన్ని పూర్తి చేయాలని సూచించారు. బాధితులతో మర్యాదగా ప్రవర్తించాలని, నిష్పక్షపాతంగా విచారణ చేసి న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5ఎస్ విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు. పాత నేరస్థుల పై నిఘా ఉంచాలన్నారు. ప్రజలతో సత్సంబంధాలను మెరుగు పరచుకుంటూ ప్రజలకు, 2లో

## అంగన్వాడీలో పోషణమాసం



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 24 :** సారంగాపూర్ మండలంలోని బట్టపల్లి గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రంలో బుధవారం సోపోషణమాసంకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్ వైజర్ మమత మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, కిషోర బాలికలు పౌష్టికాహారం తీసుకోవాలని, తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగే ఆహార పదార్థాలపై అవగాహన కల్పించారు. పోషకాహారం తీసుకోవడం వలన రక్తహీనత సమస్యలు ఉండవని, పిల్లలు సంపూర్ణ ఆరోగ్యంతో జన్మిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీలు సుజాత, మణి, ప్రేమలత, భూమక్క, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

**మొదటి పేజీ తరువాయి...**మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి గిరిజన తండాకు రహదారులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, గ్రామాల్లో రహదారుల నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. కీచులాటపల్లి నుండి ధర్మారం మండలంలోని మల్లాపూర్ వరకు రూ.కోట్లతో పనులను పరిశీలించి అక్కడి రైతుల సమస్యలను తెలుసుకున్నారు. ఎవరికి ఇబ్బందులు కలగకుండా రహదారి పనులు జరిగేలా చూస్తానన్నారు. తండాల్లో రహదారులతో పాటు సంక్షేమ భవనాల నిర్మాణానికి నిధులు కేటాయిస్తానన్నారు. అనంతరం నంచర్ల గ్రామానికి చెందిన ఎడ్ల రాజేందర్ రెడ్డి విద్యుత్ ఘాతంతో మృతి చెందగా విద్యుత్ శాఖ నుండి మంజూరైన రూ.5లక్షల చెక్కులను మృతుని కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పండుగలు ప్రశాంతంగా జరిగేలా భద్రత ఏర్పాట్లు చేయాలి

**మొదటి పేజీ తరువాయి...** యువతకు ప్రత్యేకంగా సైబర్ నేరాల నివారణ, వారు ప్రస్తుతంవినియోగిస్తున్న నూతన పద్ధతులపై వివరించి వారిలో చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు. డయల్ 100 కాల్ కాగానే వెంటనే సంఘటనా



స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం గస్తీ నిర్వహించాలని సూచించారు. దుర్గా నవరాత్రి ఉత్సవాలు, దసరా వేడుకలు శాంతియుతంగా, ప్రణాళిక ప్రకారం జరగాలని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఎక్కడా శాంతిభద్రతల సమస్య కానివ్వవద్దని అన్నారు. మహిళలు బతుకమ్మ ఆడేటువంటి ప్రాంతాల్లో, దుర్గామాత అమ్మవారు ఏర్పాటు చేసిన ప్రాంతాలలో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ, పెట్రోలింగ్, విజబుల్ పోలీసింగ్ నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ సీఐ కరుణాకర్ ఎస్ఐలు కుమారస్వామి, మల్లేష్, రవి కిరణ్, సుప్రియ,సిబ్బంది పాల్గొన్నారు.

## మంథనిలో నేడు రెడ్డి సంఘం బతుకమ్మ వేడుకలు

**-మంథని రెడ్డి సంఘం అధ్యక్షులు ముస్కుల సురేందర్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (మంథని) సెప్టెంబర్ 24 :** మంథనిలో నేడు రెడ్డి సంఘం బతుకమ్మ వేడుకలను నిర్వహిస్తున్నట్లు మంథని రెడ్డి సంఘం అధ్యక్షులు ముస్కుల సురేందర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం మంథని రెడ్డిసంఘం అధ్వర్యంలో ఉదయం 11 గంటలకు రెడ్డి సంఘం భవనం వద్ద బతుకమ్మ పేరువబడునని, రెడ్డి సంఘం సభ్యులు ఎవరికి చేతనైన పువ్వులు, చేతనైన సహాయం చేసి మన రెడ్డి సంఘం అధ్వర్యం లో నిర్వహిస్తున్న బతుకమ్మను విజయవంతం చేయగలరని సురేందర్ రెడ్డి కోరారు.

# తుపాకీ ఎత్తింది పెద్దపల్లిలో..

**మొదటి పేజీ తరువాయి...**పిడిఎస్యు విద్యార్థి సంఘం నుంచి రాడికల్ విద్యార్థి సంఘం నాయకుడు అయ్యాడు.పశ్చిమ బెంగాల్లో ఎన్కౌంటర్లో మృతి చెందిన పెద్దపల్లి వాస్తవ్యులు మల్ల వజుల కోటేశ్వరరావు అలియాస్ ప్రహ్లాద్ పెద్దపల్లి తొలి సెంట్రల్ ఆర్గనైజర్ 1982లో ఖిలవనపర్తి ఎన్కౌంటర్లో చనిపోయిన బయ్యపు దేవేందర్ రెడ్డి కలసి ఉద్యమ బాట పట్టారు.ప్రస్తుతానికి మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ లో ఉన్న నేతలంతా పెద్దపల్లి ప్రభుత్వ హైస్కూల్ ఐటిఐ వేదికలుగా 1975- 77 మధ్యకాలంలో రాడికల్ విద్యార్థి సంఘం( ఆర్ ఎస్ యు ) బ్యానర్ తో దున్నేవానికి భూమి నినాదంతో దొరల భూస్వాములకు వ్యతిరేకంగా పోరాట రూపాలను మల్లవజల కోటేశ్వరరావు ఇతర నేతలు ప్రజల్లోకి తెచ్చారు .మరోవైపు శాస్త్రీయ విద్యా విధానం నినాదంతో విద్యార్థులకు హాస్టల్లో వసతుల మెరుగు సౌకర్యాల కల్పన పాఠశాలల్లో విద్యార్థులకు సరిపడు సౌకర్యాలు విద్యాబోధన స్కాలర్షిప్ పెంపు విద్యార్థి సమస్యలపై ఆర్ ఎస్ యు నాయకునిగా బాధ్యతలు చేపట్టి పెద్దపెల్లి ఐటిఐలో ఎలక్ట్రిషన్ గా చదువుతూనే సత్యనారాయణరెడ్డి ఆర్ ఎస్ యు నిర్మాణంలో రాడికల్స్ ఉద్యమంలో కీలక భూమిక పోషించారు ఇదే సమయంలో జగిత్యాల జైత్రయాత్ర జనపోరు.. రాగినేడు.. పాలితం.. ఈసాల తక్కల్ల పెల్లి దొరల గడీలపై రాడికల్స్ రైతు కూలీ సంఘాల ఆధ్వర్యంలో రాడికల్స్ వార్ నేతలు మల్ల వజుల కోటేశ్వరరావు ,బయ్యపు దేవేందర్ రెడ్డి సారథ్యంలో జరిగిన దాడులు దొరల దొరతనం మెడలు వంచిన పోరు పీపుల్స్ వార్ ఆవిర్భావం రైతు కూలీ రాడికల్ యువజన సంఘాల నిర్మాణ పునాదులు పడ్డాయి. ఈ పోరాటాలలో కడారి సత్యనారాయణరెడ్డి బాధ్యతల భాగస్వామిగా మారాడు. పెద్దపెల్లి ఐటిఐ పూర్తి అయిన వెంటనే ఆనాటి రామగుండం నేటి పాలకుర్తి మండలం కేశోరాం సిమెంట్ ఫ్యాక్టరీలో ఉద్యోగం రావడం ఉద్యోగం చేస్తూనే రాడికల్స్ ఉద్యమాల పునాదులకు బలాన్ని చేకూర్చారు. కేశోరాం సిమెంట్ ఫ్యాక్టరీ ఐ ఎన్ టి యు సి లీడర్ పర్మినెంట్ కార్మిక సంఘం అధ్యక్షులు హషనోద్దీన్ ఫ్యాక్టరీ యజమాన్యానికి తొత్తుగా మారాడని కార్మికుల హక్కులను కాల రాయడంతో పాటు హక్కుల కోసం అడిగే కార్మికులను రాడికల్స్ ముద్ర వేసి పోలీసులచే చిత్రహింసల గురి చేస్తున్నాడని ఆరోపణలను అప్పటి వారు రాడికల్స్ ప్రకటించింది. హసనోద్దీన్ తన పద్ధతి మార్చుకోలేదని వార్ 1979 చివర బసంత నగర్ కేశోరాం ఫ్యాక్టరీ కాలనీ లో వార్ సాయుధ దళం హసనోద్దిన్ లీడర్ను తుపాకులతో కాల్చి చంపారు. ఈ హత్య కేసులో మల్లవజల కోటేశ్వరరావు బయ్యపు దేవేందర్ రెడ్డి మరికొందరి నేతలతో పాటు కడారి సత్యనారాయణ రెడ్డి పేరును సైతం పోలీసులు చేర్చడంతో అజ్ఞాతంలోకి వెళ్లారు. 1979 డిసెంబర్ నెల చివరలో కుక్కల గూడూర్ గ్రామంలో ఎమర్జెన్సీలో ఆనాటి ప్రభుత్వం నక్సల్స్ ఉద్యమ నేతలుగా గుర్తించబడ్డ భూమయ్య, కృష్ణ గౌడ్ లను ఉరి తీయడం వారి జ్ఞాపకార్థం భూమయ్య కృష్ణ గౌడ్ లతోపాటు కంది లచ్చిరెడ్డి పోశెట్టి లక్ష్మీరాజ్యం కుమారస్వామి తదితర అమరుల పేరిట స్థూపాన్ని నిర్మించడం జరిగింది. ఆ స్థూపావిష్కరణ పదివేల మందితో నిర్వహించిన సభప్రస్తుత కేంద్ర రాష్ట్ర మావోయిస్టు నేతలు అక్కడే ఉండగా ఆనాటి సభకు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే నేతలను తీసుకొచ్చే బాధ్యతలను కడారి సత్యనారాయణ రెడ్డి అలియాస్ కోస తీసుకొని ఆనాటి సభ విజయవంతం కోసం శ్రమించిన తీరు ఆ సందర్భంలో పనిచేసిన నేతలందరికీ ఎప్పుడూ మదిలో మెదులుతూనే ఉంటాయి. అనంతరం దొరలపై సాగుతున్న రైతు కూలీ పోరులో భాగంగా కుక్కల గూడూరు ముంజంపల్లి పుట్నూరు జయ్యారం వేమునూరు కూనారం మంగపేట రానాపూర్ కన్నాల తదితర గ్రామాలలో దొరల ఆధీనంలో ఉన్న బంచరాయి పరంబోగు సీలింగ్ పేదల నుంచి గుంజుకున్న భూములలో వందలాద ఎడ్ల నాగళ్లతో ఎర్రజెండాలు పాతి రైతులు ఉప్పెనలా కదిలిన దండులో ముందున్నాడు సత్యనారాయణ రెడ్డి రహస్య జీవితంలో ఉన్నప్పటికీ జనపోరు బిడ్డగా తిరిగారు కుక్కల గూడూర్ పుట్నూరు దొరలు పెత్తందారులపై సాగుతున్న పోరు అక్కడి దొరలు పెత్తందారులు సంఘం నాయకులపై తిరగబడటంతో రైతు కూలీ రాడికల్స్ వారి ఇండ్లపై దండుగా కదిలిన సమయంలో కడారి సత్యనారాయణ రెడ్డి భయ్యపు దేవేందర్ రెడ్డి కనుసనలలో చేతిలో బరిసె పట్టి రైతు కూలీల దండుకు ముందుండి పోరు పిడికిలి చూపించారు. అప్పటికే రైతు కూలి జనం భయ్యపుదేవేందర్ రెడ్డి నేతృత్వంలో రాడికల్స్ పోరాటాలలో రాటు తేలుతున్న సమయంలో యువకుడు సత్యనారాయణ రెడ్డి కుక్కల గూడూర్ కేంద్రంగా సాగిన ఆనాటిపోరులో అడుగులు కదపడం ఇక్కడి పోరాటాలకు సత్యనారాయణ రెడ్డికి మరువలేని మర్చిపోలేని అనుబంధ జ్ఞాపకాలు రగల్ జెండా పోరు లో మెదులుతూనే ఉంటాయి. విద్యార్థి దశ నుంచి రాడికల్ నేతగా రైతుకూలీ పోరాటాల భరిసెగా కేశోరాం సిమెంట్ ఫ్యాక్టరీ లో కార్మికులను మేల్కొల్పే సైరన్ గా కడారి సత్యనారాయణరెడ్డి నాగేటి చాళ్లల్లో రగులుతున్న రగల్ జెండా పోరులో మిగిలి ఉంటాడు.. సత్యనారాయణ రెడ్డి ఎన్కౌంటర్లో మృతి చెందారనేవార్తలు మీడియాలో రావడంతో ఆనాడు ఆయనతో అనుబంధం ఉన్న ఉద్యమకారులు ప్రజలు రైతు కూలీలు టీవీలలో దినపత్రికలలో వస్తున్న ఫోటోలు చూసి.. ఆనాటి పోరాట అనుబంధం జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ మనసులోనే అమరుడు సత్యనారాయణరెడ్డి అంటూ జోహార్లు పలికారు,బరువెక్కినగుండెలతో నివాళి పలుకుతున్నారు.బస్తర్ తొలి గోపన్న పార్టీలో చివరి అభయ్ గా ఆయన నిలిచారు.

# మాడ్ ఎన్కౌంటర్ ఓ కట్టుకథ

**-మా సీసీ మెంబర్లను అరెస్ట్ చేసి హింసించారు**

**-ముందే ద్రోహిపై అనుమానించాము**

**-డీఆర్జీ ఇన్ఫార్మర్ వల్లనే ఇద్దర్నీ కోల్పోయాం**

**-దండకారణ్య కమిటీ ప్రతినిధి వికల్ప్**

**చురకలు ప్రత్యేక ప్రతినిధి :** మావొయిస్ట్ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు, కట్టా రామచంద్ర రెడ్డి, కడారి సత్యనారాయణ రెడ్డి ఇద్దరూ అరెస్టు చేయబడి తరువాత హత్య చేయబడ్డారని దండాకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ ప్రతినిధి వికల్ప్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ హత్యలను తిరస్కరించాలని సెప్టెంబర్ 22న నారాయణపూర్ జిల్లాలోని మాడ్ ప్రాంతంలో జరిగిన నకిలీ ఎన్‌కౌంటర్‌లో ప్రాణాలను త్యాగం చేసిన మా ఇద్దరు కేంద్ర కమిటీ సభ్యులు, కామ్రేడ్ కట్టా రామచంద్ర రెడ్డీ అలియాస్ రాజు దాదా, కామ్రేడ్ కడారి సత్యనారాయణ రెడ్డి అలియాస్ కోసా దాదాలకు డి. కె, ఎస్ జడ్, సి నివాళులు అర్పిస్తుందని, సభ్యులు, మోడెం బాలకృష్ణ అలియాస్ మనోజ్ దాదా, సహదేవ్ సోరెన్, ఎస్, జడ్, సి సభ్యుడు కామ్రేడ్ పాండు, కామ్రేడ్ విజయ్, డి, వి, సి -స్థాయి కామ్రేడ్స్ లోకేష్, సుమిత్ర మరియు విమల మరియు ఈలోగా అమరులైన ఇతర సహచరులందరికీ ఎస్ జడ్ సి నివాళు లు అర్పిస్తుందని పేర్కొన్నారు.ఈ ఎన్‌కౌంటర్ నకిలీదని, పోలీసు అధికారులు చెబుతున్న కథ కల్పితమని,నిజం వేరే ఉందని, ఈ ఇద్దరు సహచరులకు సి, సి వేర్వేరు బాధ్యతలు అప్పగించిందని, పది నెలల క్రితం, వారు తమ కొత్త బాధ్యతలను స్వీకరించడానికి వెళ్లిపోయారని, కామ్రేడ్స్ రాజు దాదా మరియు కోసా దాదాలను రాయ్పూర్ నగరంలో లేదా మరెక్కడైనా, ఒకే ప్రదేశం నుండి లేదా వేర్వేరు ప్రదేశాల నుండి నిరాయుధులుగా అరెస్టు చేశారని, సెప్టెంబర్ 11 మరియు 20 మధ్య వారి అరెస్టులు జరుగుతాయని భావిస్తున్నామని, వారు 10వ తేదీ వరకు సురక్షితంగా ఉన్నారని మాకు వార్తలు వచ్చాయని పేర్కొన్నారు. మా సి, సి సహచరులకు వారి నుండి ఒక లేఖ అందిందని,వారి అరెస్టు తర్వాత, రహస్య పార్టీ సమాచారం కోసం వారిని హింసించి ఉండాలని చివరకు, వారిని 22వ తేదీన మాడ్ ప్రాంతానికి తీసుకువచ్చి హత్య చేశారని, ఈ హత్యలపై దర్యాప్తు చేయడానికి 21వ తేదీన మాడ్‌లో ఒక పెద్ద ఆపరేషన్ ప్రారంభించబడిందని, అది ఇప్పటికీ కొనసాగుతోందని పేర్కొన్నారు.ఈ సహచరులను అరెస్టు చేసిన తర్వాత, చట్టపరమైన చర్య తీసుకోవాలని, ఈ నకిలీ ఎన్‌కౌంటర్‌ను అందరూ వ్యతిరేకించాలని కోరారు.కామ్రేడ్ రాజు దాదా మరియు కామ్రేడ్ కోసా దాదా కుటుంబ సభ్యులు మరియు స్నేహితులకు మా ఎస్, జడ్, సి తన ప్రగాఢ సంతాపాన్ని మరియు విచారాన్ని తెలియజేస్తుందని, వివిధ రంగాలలో అపార అనుభవం ఉన్న ఈ సహచరులను కోల్పోవడం నిస్సందేహంగా భారతదేశ విప్లవ ఉద్యమానికి పూడ్చలేని నష్టం అని, కొనసాగుతున్న నష్టాల పట్ల మొత్తం విప్లవాత్మక శిబిరం తీవ్ర ఆందోళన చెందుతోందని, సహచరులు తమ ప్రాణాలను త్యాగం చేస్తున్న ఆశ మరియు నిరీక్షణను మనమందరం గుర్తుంచుకోవాలని మరియు వారి ఆకాంక్షలను నెరవేర్చాలని కోరారు.నిఘా విభాగం ఈ వ్యక్తులను ఎలా చేరుకుంది? మా వద్ద ఉన్న సమాచారం ఆధారంగా అవకాశాలను చర్చిస్తామని, మీడియాలో వ్యాపించే వివిధ నివేదికలను బట్టి, ఈ సమాచారం బలవంతంగా ఉందని,మొదట, కామ్రేడ్స్ రాజు దాదా మరియు కోసా దాదా కొంతకాలంగా గెరిల్లా దళాలతో అడవుల్లో లేరని,దీని గురించి తెలిసిన చాలా మంది పోలీసులకు లొంగిపోయి పోలీసు అధికారులకు సమాచారం అందించారని,లొంగిపోయిన వారిలో సాధారణ స్థాయి నుండి ఎస్, జడ్, సి సభ్యులు కూడా ఉన్నారని, రెండవది, ఈ వ్యక్తులను లోపలి నుండి సమన్వయం చేయడానికి ఎవరు బాధ్యత వహిస్తారో కూడా పోలీసు శాఖ తెలుసుకుందని, మూడవదిగా, ఈ వ్యక్తులు వెళ్లిపోయినప్పుడు భద్రతా బృందంలో భాగమైన ఇద్దరు లేదా ముగ్గురు సభ్యులు కూడా లొంగిపోయారని, ప్రస్తుతం డి, ఆర్, జి లో చురుకుగా పనిచేస్తున్నారని, లొంగిపోయిన డి ఆర్ జి అధికారి కామ్రేడ్ కోసా దాదాతో పాటు వచ్చిన కొరియర్ గురించి కూడా అధికారులకు చెప్పారని,ఇంకా, వారు పోలీసు బలగాలతో వచ్చి ఆగస్టు 13న అతని ఇంటి నుండి తీసుకెళ్లారని, (అతను రెండు లేదా మూడు నెలలు పనిచే శాడు, తరువాత ఇంట్లోనే ఉండాలని నిర్ణయించుకున్నాడుని) అతన్ని హింసించారని నివేదికలు ఉన్నాయని, అతన్ని ఎక్కడికి తీసుకెళ్లారో, ఎవరు అక్కడకు తీసుకెళ్లారో అతను వారికి చెప్పి ఉండవచ్చు అని దీని వల్ల ప్రధాన కొరియర్ పేరు బయటపడి ఉండవచ్చు

# శాకంబరిగా దర్శనం ఇచ్చిన అమ్మవారు

**-అమ్మవారికి పంచామృత అభిషేకాలు**
**-ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు**





**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ (24) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో దేవి శరన్న వరాత్రి ఉత్సవాల్లో భాగంగా 24వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని బజరంగ్దళ్ సేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో బుధవారం భక్తుల కు అమ్మవారు శాఖంబరిగా దర్శన మిచ్చారు. ఈ సందర్భంగా భవాని దీక్ష పరులు ,భక్తులు అమ్మవారికి వివిధ రకాల కూరగాయలతో అలంకరణ చేసి అర్చకుల సహకారంతో పంచామృత అభిషేకాలు,అష్టోత్తరాలు తదితర పూజా కార్యక్రమాలను అర్చకులు కప్పగంటి మహేష్‌శర్మ నిర్వహించారు. పంచహరతులు,నక్షత్ర హారతులను భక్తులు స్వీకరించారు. అనంతరం మహిళలు అమ్మవారికి ఓడిబియ్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బజరంగ్ ధళ్ సేన అధ్యక్షుడు సున్నం రాజేష్,ఉపాధ్యక్షుడు పుప్పాల మహేష్, కోశాధికారి మగ్గిడి రవి,సలహదారు రెడ్డవేన అజయ్ కుమార్, కార్య నిర్వాహకుడు చాట్ల నిలయ్,సోషల్ మీడియా ఇంచార్జి గొల్లపెల్లి రాజవిక్రంత భవాని దీక్ష స్వాములు, భక్తులు, మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రఘంటా మాత రూపంలో దుర్గామాత

**రామ కిష్టయ్య సంగన భట్ల...**

ధర్మ పురి క్షేత్రంలో నిర్వహిస్తున్న శర న్నవరాత్రి ఉత్సవ వేడుకలలో భాగంగా మూడవ రోజైన బుధ వారం దుర్గామాత చంద్ర ఘంటాదేవి రూప ధారిణియై ప్రత్యేక పూజలందుకున్నది.



**ప్రత్యేకతలు**

దుర్గామాత తృతీయ స్వరూపం చంద్ర ఘంటా దేవి మాతగా ప్రసిద్ధిగాంచింది. నవరా త్ర్యుపాసనలో మూడవ నాడు ఈ దేవినే కొలుస్తారు. ఈమె స్వరూపం పరమ శాంతిదాయ కమై, కళ్యాప్రదమైనది. ఈమె మస్తకంపై ఆకారంలో చంద్రుడు అర్ధాకృతిలో ఉంటాడు. స్వర్ణ సమ శరీరంతో భాసిల్లుతుంది. ఈమె దశ హస్తాలలో దర్శనమిచ్చిన దుర్గామాత ఖడ్గాది శస్త్రాలు, బాణాది అస్త్రాలు రాజిల్లు తుంటాయి. సింహ వాహినియై ముద్ర సర్వదా యుద్ధోన్ముఖమై ఉంటుంది. ఘంటా సదృశమైన ఈమె చండ ధ్వనులకు అత్యాచారులైన దానవులు కంపిస్తారు. నవరాత్రులలో తృతీయ దినానికి ప్రత్యేకత ఉంది. మూడవ నాడు జరిగే పూజ సాధకుని మనస్సు, మణి పూర చక్రంలో ప్రతిష్ఠితమై ఉండి, దేవి కరుణ వల్ల సాధకునకు అలౌకిక వస్తు దర్శనమవుతుంది. దివ్య సుగంధాను భవం కలుగు తుంది. ఆమె కృపవల్ల సకల పాపాలన్నీ నశిస్తాయి. ఆరాధన సర్వఫల దాయక మవుతుంది. ఈమె ఆరాధన మాత్రం చేతనే సాధకునకు లభించే వీరత్వ లక్షణాలు నిర్భయాలతో పాటు సౌమ్యత్వ,వినమ్రత్వాలు లభిస్తాయి. మాత భక్తులు ఎక్కడికి వెళ్ళినా,వారిని చూసిన వారు సుఖ శాంతులతో వర్ధిల్లుతారు. ఆ తల్లిని ఉపాసిం చడంతో సాంసారిక కష్టాలన్నీ విముక్తి పొందుతాయి. శ్రీరామ లింగేశ్వరస్వామి ఆలయంలో వేదపండితులు,ఋత్వికులచే మహా సంకల్పము,పృద్వీకలశ,గణపతి పూజ, స్వస్తిః పుణ్యాహ వచనము,నవగ్రహ, వాస్తు, క్షేత్ర పాలక,యోగిని, అంకురా రోపణ,మాతృక, సర్వతోభద్ర మండల పూజలతో ప్రధాన కలశ స్థాపనలు జరిగినవి. ఇందులో భాగంగా సప్తశతీ పారాయణము, అమ్మ వారికి చతుషష్ఠి పూజ, శ్రీ చక్రమునకు కుంకుమార్చన, హారతి, మంత్ర పుష్పము, తీర్థ ప్రసాద వితరణలు జరిగినవి. కన్యకా, సువాసిని పూజలు జరిగినవి. అమ్మ వారు "చంద్రఘంట" రూపములో గులాబి రంగు చీరలో మల్లెపూలు, బిల్వపత్రి దండలు ధరించి భక్తులకు దర్శనం ఇచ్చినది. దేవస్థాన ఈఓ ఎస్.శ్రీనివాస్, జక్కు రవీందర్ నేతృత్వంలోని ధర్మ కర్తలు, వేదపారాయణ దారులు బొజ్జ రమేష్‌శర్మ,సిహెచ్.ముత్యాల శర్మ, పాలెపు ప్రవీణ్ శర్మ,అర్చకులు ద్యావళ్ళ విశ్వనాథ శర్మ, బొజ్జ సంపత్ కుమార్, బొజ్జ రాజగోపాల్ శర్మ, భరత్ శర్మ, నారాయణ,ఋత్వికులు నంబి అరుణ్ కుమార్,పాలెపు సందీప్ శర్మ,తాడూరి బలరాం శర్మ,పాలెపు చంద్రమౌళి శర్మ,ద్యావళ్ళ సాయి శర్మ,అర్చకులు, సిబ్బంది భక్తులు పాల్గొన్నారు. సాయంత్రము శ్రీ యోగ, ఉగ్ర నృసింహస్వామి వార్ల ఊరేగింపు సేవ "శేషవాహనంపై గ్రామములోని పురవీధులలో తిరిగి దేవాలయమునకు తెచ్చారు. రాత్రి అమ్మవారికి షోడషోపచార పూజతో మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ గావించారు.

**నవదుర్గ సన్నిధిలో ప్రత్యేక పూజలు**

నూతన తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపంలో గత 11 సంవత్సరాలుగా నవదుర్గ సేవా సమితి ధర్మపురి ఆధ్వర్యంలో లోక కళ్యాణార్థమై నిర్వహించే శ్రీ దుర్గా శరన్నవరాత్రోత్సవాలలో భాగంగా మూడవ రోజు అమ్మవారిని శ్రీ చంద్ర ఘంటా దుర్గా అలంకరణ రూపంలో పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా చతుష్షష్టి పూజ, మంత్రపుష్పం, మంగళ నీరాజనం విశేష పూజలను వేద పండితులు కాసర్ల వంశీకృష్ణ శర్మ అర్చకత్వంలో నారంభట్ల ప్రశాంత్, కసోజ్జుల బాలకృష్ణ శర్మ లు నిర్వహించారు. నర్మదేశ్వర మందిరంలో మధు శంకర్ శర్మ, పాలె పు చంద్రమౌళి శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. చెరువుకట్ట వద్ద నూతన ప్రతిష్టిత అమ్మవారుకు మహా శక్తి సేవా సమితి ఆధ్వర్యంలో జన్మించి వంశీకృష్ణ , మధు నటరాజ్, పెంద్యాల రాజేశ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# మహిళల ఆర్థిక అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

**-మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి**
**-జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**

**చురకలు విలేకరి, రాయికల్, సెప్టెంబర్ 24 :** మహిళల ఆర్థిక అభ్యున్నతే ధ్యేయంగా ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ఏర్పాటు చేసిందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. బుధవారం రాయికల్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర బ్యాంకు లింకేజీ ద్వారా ఋణ సౌకర్యం కల్పించి శ్రీ సిద్ధి వినాయక మహిళ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్యాంటిన్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. మహిళలు స్వయం ఉపాధి ఉంది ఎందుకు క్యాంటీన్‌లు,సోలార్ ప్రాజెక్ట్, అర్‌టిసి అద్దె బస్‌లు,పిండి వంటలు,చేతి వృత్తులు,పచ్చళ్ళు,వ్యవసాయ యాంత్రీ కరణ డ్రోన్లు,స్టీల్ బ్యాంక్ ఇలా మహిళలతో అనేక కార్యక్రమాలు



ప్రభుత్వం చేపడుతుందన్నారు. మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి ప్రభుత్వం కృషి ఇస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మనోహర్,మెప్మ ఏఓ శ్రీనివాస్ గౌడ్,డి ఎం సి సునీత, టిఎంసి శరణ్య, రాయికల్ పట్టణ,మండల నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మి వెంకటేశ్వరస్వామి పల్లకిసేవ



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ (24) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోదుర్,తిమ్మపుర్, యామాపుర్, వేములకుర్తి, వర్షకోండ,ఇబ్రహింపట్నం గ్రామాలలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా విజయదశమి కి ముందు వెంకటేశ్వర స్వామి పల్లకి( శావ)సేవ గ్రామాల్లో కొనసాగుతుంది. బుదవారం ఆయా గ్రామాలకు చెందిన దేవాలయ కమిటీ సభ్యులు స్వామివారిని ప్రత్యేక పల్లకీలో అర్చకుల వేదమంత్రాలు చరణ మధ్య స్వామివారి గ్రామప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామాల ఆలయ కమిటీ సభ్యులు,మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న బతుకమ్మ వేడుకలు



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ (24) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోదుర్, తిమ్మపుర్, తిమ్మపుర్ తండ,యామాపుర్, ఫకిర్ కోండాపుర్, వేములకుర్తి, బర్దిపుర్, ములరాంపుర్, ఎర్దండి, కోమటి కోండాపుర్,వర్షకోండ,డబ్బ,అమ్మకపెట్, ఇబ్రహింపట్నం, ఎర్రపుర్,కేశాపుర్, కోజన్ కోత్తుర్ గ్రామలలో బతుకమ్మ పండగ సంబరాలు కోనసాగుతున్నయి. నాలుగవరోజు నానబియ్యం బతుకమ్మ ను అడి మహిళలు, చిన్నారులు బతుకమ్మ కు హరతులు ఇచ్చి ప్రత్యేక పులతో అలంకరణ చేసి నిమజ్జనం చేశారు. ఈకార్యక్రమంలో అయాగ్రామల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా ఫ్రెండ్స్ కిట్టి పార్టీ బతుకమ్మ సంబరాలు



**చురకలు విలేకరి, జగిత్యాల, సెప్టెంబర్ 24 :** బతుకులలో మంచిని కోరే బతుకమ్మ సంబరాలు జగిత్యాలలో ఘనంగా జరుగుతున్నాయి. జగిత్యాల పట్టణం లోని విద్యానగర్ ఫ్రెండ్స్ కిట్టి పార్టీ మహిళా సభ్యుల ఆధ్వర్యంలో నాల్గవ రోజు బతుకమ్మ సంబరాలు వైభవంగా ఉత్సాహంగా సాగాయి. కిట్టి పార్టీ సభ్యులు బతుకమ్మ పాటలతో బతుకమ్మ ను కొలుస్తూ సంబరంగా జరుపుకొన్నారు. ఇందులో ఫ్రెండ్స్ కిట్టి పార్టీ సభ్యులు హరిప్రియ, అనిత, సాహితీ, శైలజ, మౌనిక, సరిత, మాధవి, లావణ్య, శ్రీలత, సింధు, జలజ, సౌమ్య, సంగీత, లహరిక, సాధనతో పాటు పలువురు ఉన్నారు.

## దొంగతనం కేసులో నిందితునికి జైలుశిక్ష

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 24 :** కొడిమ్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇస్లాంపుర గ్రామానికి చెందిన లక్ష్మి 2025 మార్చి 29న పని నిమిత్తం ఇంటికి తాళం వేసి కరీంనగర్ వెళ్లగా అదే సమయంలో ఇంటి తాళాన్ని పగులగొట్టి బంగారం, నగదును గుర్తు తెలియని వ్యక్తి దొంగలించగా, బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. కొడిమ్యాల ఎస్ఐ అజయ్ దర్యాప్తు చేపట్టి దొంగతనానికి పాల్పడిన కేగుల ఆఅయ న్ను పట్టుకొని కోర్టులో హజరు పర్చారు. నిందితుడు రేగుల జబంయ్ దొంగతనం చేసినట్లు రుజువు కావడంతో బుధవారం న్యాయమూర్తి లావణ్య 6నెలల జైలుశిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు.

# లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుంది

## -జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.రత్న పద్మావతి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 24 :** లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని జగిత్యాల జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.రత్న పద్మావతి అన్నారు. బుధవారం జిల్లా కోర్టు ప్రాంగణంలో ఈనెల 13న జరిగిన మెగా లోక్అదాలత్ను విజయ వంతం చేసిన పోలీసు అధికారులు, సిబ్బంది, బార్ అసోసియేషన్ సభ్యులను జడ్జి అభినందించారు. ఈ సందర్భంగా జడ్జి సి.రత్న పద్మావతి మాట్లాడుతూ పోలీసు అధికారులు,బార్ అసోసియేషన్ , కోర్టు సిబ్బంది ఎంతో కష్టపడి కేసుల్లో ఉన్న కక్షిదారులను స్వయంగా కలిసి రాజీ మార్గమే.. రాజమార్గమని, లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించారని, గతంలో ఎన్నాడు లేనివిధంగా కేసులను పరిష్కరించడం జరిగిందని, రానున్న రోజుల్లో అధికారులు, సిబ్బంది, బార్ అసోసియేషన్ సభ్యులు ఇదే స్ఫూర్తితో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, అదనపు జిల్లా బడ్జి నారాయణ, సెక్రటరీ లీగల్ సెల్ జగిత్యాల వెంకట మల్లిక్ సుబ్రహ్మణ్య శర్మ, బార్ అసోసియేషన్ సభ్యులు, పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చంద్రఘంటా రూపంలో కనక దుర్గ అమ్మవారు



**చురకలు విలేకరి, జగిత్యాల, సెప్టెంబర్ 24 :** జగిత్యాల పట్టణంలో కనక దుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో అష్ట లక్ష్మి దేవాలయ అవరణలో నిర్వహిస్తున్న దుర్గా శరన్నవరాత్రోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా మూడవ రోజు బుధవారం కనక దుర్గ అమ్మవారు వివిధ రకాల పూలతో అమ్మవారికి పుష్పార్చన చేసి పూల అలంకరణ లో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. గోవిందుల రాధాకృష్ణ, అజయ్ శర్మ స్వాములతో మాతలచే సామూహిక కమలార్చన ఘనంగా నిర్వహించారు, సప్త హారతులతో  మండపం ప్రాంగణం భక్త కీర్తనలతో మారుమోగింది.

# చంద్రఘంటాదేవి రూపంలో అమ్మవారు



**చురకలు విలేకరి, ధర్మపురి, సెప్టెంబర్ 24 :** ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి  శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానములో,నూతన టిటిడి లో,నవదుర్గ సేవ సమితి, ఆధ్వర్యంలో, మార్కెట్ లో మహాశక్తి సేవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపంలో "దసరా నవరాత్రోత్సవ ములు ఘనంగా నిర్వహిస్తున్నారు. బుధవారం అమ్మవారు."చంద్రఘంటా దేవి "రూపంలో భక్తులకు దర్శన మిచ్చారు.3వరోజు ప్రధాన దేవాలయ ముతో పాటు ఇతర అనుబంధ ఆలయాలలో కలశస్థాపనలు,విశ్వక్షేన పూజలు,దీపారాదనలు మొదలగు కార్యక్రమాలు నిర్వహించారు. అనుబంధ దేవాలయమైన శ్రీరామ లింగేశ్వరస్వామి వారి ఆలయము (శివాలయము)లో ఉదయము దసరా (దేవి) నవరాత్రుల ఉత్సవములలో భాగంగా 3వరోజు ఉదయము వేదపండితులు,ఋత్వికులచే మహ సంకల్పము,పృద్వీకలశ,గణపతి పూజ, స్వస్తిఃపుణ్యాహ వచనము,ఋత్విక్ వర్ణణము,అఖండ దీప స్థాపన, నవగ్రహ,వాస్తు, క్షేత్ర పాలక, యోగిని, అంకురారోపణ, మాతృక,సర్వతోభద్ర మండల పూజలతో ప్రధాన కలశ స్థాపనలు జరిగినవి.సప్తశతీ పారాయ ణము,అమ్మ వారికి చతుషష్టి పూజ, శ్రీచక్రమునకు కుంకుమార్చన, హారతి, మంత్రపుష్పము, తీర్థప్రసాద వితరణలు జరిగినవి మరియు ఐదు(5)ఋత్వికులచే "చండీపారాయణం" జరిగింది. ఈ కార్యక్రమము లో దేవస్థాన కార్యనిర్వ హణాదికారి సంకటాల శ్రీనివాస్, అధ్యకులు జక్కు రవీందర్, ధర్మకర్తలు  ఎదులాపురం మహేందర్, బాదినేని వెంకటేష్, బొల్లారపు పోచయ్య, గుడ్ల రవీందర్, కొమురెల్లి పవన్ కుమార్, మందుల మల్లేష్,నేదునూరి శ్రీధర్, రాపర్తి సాయికిరణ్,స్థంభంకాడి గణేష్,సంబెట తిరుపతి,వొజ్జల సౌజన్య పాటు,వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ,పాలెపు ప్రవీణ్ శర్మ- శ్రీ సిహెచ్. ముత్యాల శర్మ ఋత్వికులు భరత్ శర్మ, దుద్దిల్ల నారాయణ శర్మ,అలువాల కృష్ణ శర్మ  తాడూరి బలరాంశర్మ,పాలెపు చంద్రమౌళిశర్మ, సూపరింటెండెంట్ డి.కిరణ్, ఉపప్రధాన అర్చకులు  నేరళ్ళ శ్రీనివాసాచార్యులు, సీనియర్ అసిస్టెంట్ ఎ.శ్రీనివాస్,ముఖ్య అర్చకులు సంబి శ్రీనివాసాచార్యులు,అర్ధకులు ద్యావళ్ళ విశ్వనాథ శర్మ, అభిషేక పురహితులు బొజ్జ సంపత్ కుమార్,బొజ్జ రాజగోపాల్ శర్మ మరియు అర్చకుల సిబ్బంది, ఋత్వికులు  నంబి అరుణ్ కుమార్, పాలెపు సందీప్ శర్మ,  ద్యావళ్ళ సాయి శర్మ, భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సేవా పథకం ఆవిర్భావ వేడుకలు




**చురకలు విలేకరి, జగిత్యాల, సెప్టెంబర్ 24 :** జగిత్యాల పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ, పిజి కళాశాలలో బుధవారం జాతీయ సేవా పథకం ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ యాద రామకృష్ణ మాట్లాడుతూ జాతీయ సేవా పథకం అనే గొప్ప కార్యక్రమమని, విద్యార్థులకు చదువుతో పాటు సామాజిక దృక్పథం, జాతీయ సమైక్యతను నెలకొల్పోతూ, సమాజంలో యువత పాత్రను తెలియజేస్తుందన్నారు. ప్రతి విద్యార్థి సమాజ సేవలో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ పల్లెర్ల నరేష్, ప్రిన్సిపల్ కొక్కుల రాజేందర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ఎండి.అఫ్సర్, రాకేష్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సుందిల్లలో అంగన్వాడి కేంద్రానికి భూమి పూజ



చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 25 : రామగిరి మండలం సుందిల్ల గ్రామ పంచాయితీ సమీపంలో అంగన్ వాడీ కేంద్ర నిర్మాణానికి భూమి పూజ చేయటం జరిగింది.ఈ కార్యక్రమానికి ఎన్ ఎస్ యూ ఐ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు ఈగ ప్రశాంత్ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో అధికారులు ఏ.ఈ. వరలక్ష్మి, సుందిల్ల కార్యదర్శి రమేష్, జనగామ పరమేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు రామగిరి మండల కన్వీనర్ పేరాల మహేశ్వర రావు,రామగిరి ప్రచారకమిటీ చైర్మన్ ముస్త్యాల శ్రీనివాస్, కమాన్పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేందర్రెడ్డి, సుందిల్ల గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు రేకుంట్ల రవి, ఎన్ ఎస్ యూ ఐ రాష్ట్ర కార్యదర్శి బైరిమల్ల దుర్గా ప్రసాద్,మాజీ ఉపసర్పంచ్ తాటి సమ్మయ్య గౌడ్,సీనియర్ నాయకులు గర్రే పల్లి ప్రవీణ్ గౌడ్,సత్యం గౌడ్, మాటురి లక్ష్మణ్, యువనాయకుడు వేముల సతీష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ....సుందిల్ల గ్రామంలో అంగన్వాడి కేంద్రం లేక గత పదేండ్లుగా ఎం పీ పీ ఎస్ పాఠశాల వరండాలో నిర్వహిస్తూ ఎండ,వాన,చలి,కోతుల బెడద తో నిత్యం అనేక ఇబ్బందులు పడుతూ గత బి అర్ ఎస్ హయంలో అధిక పిల్లలు కలిగిన మాకు అంగన్వాడి కేంద్రం నిర్మించాలని అప్పటి స్థానిక ప్రజా ప్రతినిధులను పిల్లల తల్లిదం డ్రులు,ఉపాధ్యాయురాలు వేడుకున్న ఇదిగో అదిగో అందని ద్రాక్ష పండ్ల మాదిరిగా కాలం గడపడం తప్ప పట్టించుకున్న పాపాన పోలేదని కనీసం చిన్న పిల్లలు,గర్భవతులు పౌష్టిక ఆహార కేంద్రం ఉండాలని కనీస ఆలోచన చేయని గత పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనం గత బి అర్ ఎస్ పాలన, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి కొన్ని నెలల్లో భూమి పూజ చేయడం జరిగిందని, కాంగ్రెస్ ప్రజా పాలనలో జరుగుతున్న అభివృద్ధిని గమనించాలన్నారు. అంగన్వాడి కేంద్ర నిర్మాణానికి చొరవ చూపి నిధులు మంజూరు చేసిన మంథని అభివృద్ధి ప్రదాత తెలంగాణ రాష్ట్ర ఐ.టీ. శాఖ మంత్రి శ్రీధర్ బాబుకి కృతజ్ఞతలు తెలియజేసారు.

## సిరిసిల్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో

# ఘనంగా బతుకమ్మ సంబరాలు




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 24 :** సిరిసిల్ల లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం నాడు కళాశాల ఎన్.ఎస్.ఎస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సామల వివేకానంద మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి సామాజిక సేవలను అలవర్చు కోవాలని పర్యావరణాన్ని కాపాడుకో వాలని ప్రతి విద్యార్థి ఒక చెట్టును నాటాలని వారు తెలిపారు.ఈ బతుకమ్మ కార్యక్రమంలో అధ్యాపకులు,విద్యార్థిని విద్యార్థులతో కలిసి బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్  కె విజయ రఘునందన్ మాట్లాడుతూ పూలను పూజిస్తూ,మహిళలు పాడే బతుకమ్మ పాటల్లో మహిళలు తమ కష్ట సుఖాలు, ప్రేమ, స్నేహం,బంధుత్వం, ఆప్యాయతలు,భక్తి లాంటివి స్పష్టంగా కనబడతాయని అలాగే  తెలంగాణ సంస్కృతిని  తెలిపే ఈ పండుగను తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత బతుకమ్మను రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్. ఎస్ ప్రోగ్రాం అధికారి సామల వివేకా నంద,టిశ్రీధర్.కేదారేశ్వర,బీ .వెంకటేశం చంద్రమౌళి రాజయ్య ఆంజనేయులు ,సురేష్ శశిధర్, సరోజన.అరుంధతి, విజయ, సుజిత, మమత .చంద్రశేఖర్, రాజశేఖర్, శ్రీనివాస్,అధ్యాపకులు మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. అధ్యక్షులు కనకశ్రీ విజయ రఘునందన్ వై.శ్రీనివాస్,రిటైర్డ్ ప్రిన్సిపాల్ లాయక్ అలీ, రిటైర్డ్ లెక్చరర్ నసీరుద్దున్,సర్దార్ బచ్చన్ సింగ్,కోనరావుపేట ప్రిన్సిపాల్ రాజయ్య ఈ కార్యక్రమంలో  పాల్గొన్నారు.



# వరద బాధితులకు నిత్యావసర వస్తువులు పంపిణి

**-లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వారి సహకారంతో**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 24 :** లయన్స్ క్లబ్ ఆఫ్ ఎల్లారెడ్డిపేట ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ వారి సహకారంతో ఇటీవల కాలంలో వరద తాకిడికి గురై అన్ని విధాలుగా నష్టపోయినటువంటి కుటుంబాలకు లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వారి సహకారంతో ఉమ్మడి జిల్లాలో సుమారు 13 లక్షల విలువైన నిత్యావసర వస్తువులు బుధవారం అందించారు. ఇందులో భాగంగా నేడు ఎల్లారెడ్డిపేట




మండలంలోని 25 కుటుంబాలకు, గంభీరావుపేట మండలంలోని నర్మాల గ్రామంలో 18 వరద తాకిడికి గురై నష్టపోయిన కుటుంబాలకు గంభీరావుపేటలో 8 కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి సుమారు 5000 రూపాయల విలువైన 27 రకాల నిత్యావసర వస్తువులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కోదండ రాములు, వైస్ డిస్టిక్ గవర్నర్ బద్రేశం, జోన్ చైర్ పర్సన్ కోట సతీష్, పి డి జి అనంతుల శివప్రసాద్, జి ఎల్ టి కోఆర్డినేటర్ ఇనగుర్తి రమేష్, ఎల్లారెడ్డిపేట లయన్స్ క్లబ్ బాధ్యులు నందికిషన్, ముత్యాల శ్రీనివాస్ రెడ్డి, పయ్యావుల రామచంద్రం, నాయిని భాస్కర్ రెడ్డి, సద్ది లక్ష్మారెడ్డి, రావుల ముత్యం రెడ్డి, గొర్రె మల్లేష్, పెంజర్ల రవి, మొదలగువారు పాల్గొన్నారు.

# టిడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులుగా వెంకట్ కందికట్ల

**చురకలు ప్రతినిధి, వరంగల్ సెప్టెంబర్ 24 :** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ యూనియన్ (టిడబ్ల్యూజేఎఫ్)వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులుగా వెంకట్ కందికట్ల ను నియమిస్తూ టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవ పున్నయ్య తెలిపారు. వరంగల్ నగరంలోని శివనగర్ సాయి కన్వెన్షన్ హాల్లో టిడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా మహాసభలు ఘనంగా నిర్వహించారు.



ఈ మహాసభలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. బసవ పున్నయ్య, అతిథిలుగా సంఘం రాష్ట్ర కార్యదర్శులు చంద్రశేఖర్,రాజశేఖర్, దయాసాగర్, రఘు లు హాజరై వరంగల్ జిల్లా నూతన కమిటీని నియమించడం జరిగింది. వరంగల్ జిల్లా నూతన కమిటీలో కందికట్ల వెంకట్ ను టిడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులుగా నియమిస్తున్నట్లు మహాసభల సందర్భంగా వారు తెలిపారు. ఈ సందర్భంగా వెంకట్ కందికట్ల మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో వరంగల్జిల్లా ఉపాధ్యక్షులుగా నన్ను నియమించినందుకు గాను రాష్ట్ర, జిల్లా యూనియన్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. వరంగల్ జిల్లాలో ఉన్నటువంటి జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానని,జర్నలిస్టుల సమస్యలను ప్రజాప్రతినిధుల దృష్టికి, ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తానని వెంకట్ కందికట్ల అన్నారు.

## కాంట్రాక్టర్ అగ్రిమెంట్ రద్దుచేసి

# కొత్తవారికి పనులిచ్చి త్వరగా పనులు చేపట్టాలి

**-సిద్దిపేట కామారెడ్డి రాకపోకలు నిలిచిపోయి మండల ప్రజలకు రైతులకు ఇబ్బందులు**

**-మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర సీనియర్ అధికార ప్రతినిధి కటుకం మృత్యుంజయం పంతులు**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబరు 24 :** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని లింగన్నపేట గంభీరావుపేట గ్రామాల మధ్యన మానేరు వాగును బుధవారం గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి మాజీ ఎమ్మెల్యే ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధికార సీనియర్



ప్రతినిధి కటుకం మృత్యుంజయం పంతులు బుధవారం పరిశీలించారు. గతంలో పాత బ్రిడ్జిని కూల్చి నూతన బ్రిడ్జి పనులను ప్రారంభించినప్పటికీ తాత్కాలికంగా పోసిన మట్టి రోడ్డు మానేరు వాగు ఉధృతికి కొట్టుకపోయి సిద్దిపేట కామారెడ్డి రాకపోకలు నిలిచిపోయి మండల ప్రజలు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని తెలుసుకొని కటుకం మృత్యుంజయంపంతులు వాగును పరిశీలించారు.సంబంధిత కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని,రాష్ట్ర నీటిపారుదలశాఖమంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మూడు రోజుల క్రితం స్వయంగా కలిసి వివరించడం జరిగిందని చెప్పారు.గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సమక్షంలో ఆర్ అండ్ బి అధికారులతో చెరవాణిలో మాట్లాడారు ఆ కాంట్రాక్టర్ అగ్రిమెంట్ రద్దుచేసి కొత్త వారికి ఇచ్చి త్వరితగతిన పనులు చేపట్టాలని కోరారు.గత 35 ఏళ్ల క్రితం నేరెళ్ల ఎమ్మెల్యే మాజీ మంత్రి స్వర్గీయ కీర్తిశేషులు పాటి రాజం హయాంలో లో లెవెల్ బ్రిడ్జి వేసి ఈ ప్రాంత ప్రజలకు రాకపోకల సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హైలెవెల్ బ్రిడ్జి కోసం పాత బ్రిడ్జిని కూల్చి మూడేళ్లుగా బ్రిడ్జి పనులు ప్రారంభించినప్పటికీ కాంట్రాక్టర్ మాత్రం పనులను నత్తనడకన చేపడుతూ నిర్లక్ష్యం వహించాడని అదేవిధంగా సిరిసిల్ల ఎమ్మెల్యేమాజీ మంత్రి కేటీఆర్ వ్యవహారించడం మూలంగానే పనులు జరగలేదన్నారు, అట్టి కాంట్రాక్టర్ను వెంటనే అగ్రిమెంటు రద్దుచేసి కొత్తవారికి ఇచ్చి బ్రిడ్జి పనులు త్వరితగతిన చేపట్టి తాత్కాలికంగా మట్టిరోడు వేయించాలని ఈ ప్రాంత ప్రజల రాకపోకలు కొనసాగేలా చూడాలని ఆయన అధికారులను కోరారు.మానేరు వాగును పరిశీలించిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హమీద్,కాంగ్రెస్ పార్టీ నాయకులు వేషాల వెంకటి.యెల్లె బాలకృష్ణ,లక్ష్మి నారాయణ గౌడ్, భూక్యా మోహన్,కోట లింగం,రాజనర్సు, నర్సింలు,పిట్ల వెంకటి,ఎర్ర కిషన్, భాస్కర్,బాలయ్య,నర్సయ్య,రాజ్ వీర్ మల్లయ్య,బాలయ్య,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అర్చకులను సన్మానించిన గోతిగార్ కిషన్ జి

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 24 :**

శ్రీ లక్ష్మి నారాయణ స్వామి దేవాలయం మంథనిలో ఈ బుధవారం రోజున ఉదయము ఈ దేవాలయ అర్చకులు వర ప్రసాద్ దంపతులను ప్రముఖ కాంగ్రెస్ నాయకులు గోటికార్



కిషన్ జి నూతన వస్త్రములు పోలు పండ్లు సమర్పించి ఘనంగా సత్కరించడం జరిగినది కిషన్ జి గతంలో శ్రీ భిక్షేశ్వర స్వామి దేవాలయ అర్చకులు సంజీవ్ ని మరియు రాజన్న దంపతులను ఈ విధముగానే సత్కరించడం జరిగినది. భగవంతునికి భక్తునికి మధ్య సంధానకర్తగా వ్యవహరిస్తూ సేవలు అందిస్తున్న అర్చకులను కిషన్ జి ఈ విధముగా సత్కరించడం పట్ల మంథని పట్టణవాసులు కిషన్ జి ని అభినందిస్తున్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 24 :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని ప్రభుత్వ విప్పు వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి లు మంగళవారం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భం గా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధి జిల్లాలో పలు కీలక అంశాలపై సీఎం రేవంత్ రెడ్డి గారితో వారు చర్చించినట్లు తెలిసింది.

# రక్తదానం చేసిన బిజెపి నాయకులు



**చురకలు ప్రతినిధి కమాన్పూర్ సెప్టెంబర్ 24 :** మంథని బిజెపి పార్టీ కార్యాలయంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. కమాన్ అని మండల అధ్యక్షున కొయ్యడ సతీష్ యాదవ్ ఆధ్వర్యంలోమంథని లో 20 మంది బిజెపి సైనికులు రక్త దానం చేయడం జరిగింది. ఇందులో ఆసం శ్రీనివాస్, గట్టు శ్రీనివాస్ గౌడ్, వడ్లకొండ తిరుపతి గౌడ్, జంగేపల్లి శ్రీనివాస్, ఆరెల్లి రాజు, రాంపల్లి శరత్, పిడుగు రమేష్, ఇరుగు రాళ్ల భాను జంగేపల్లి సారయ్య తదితరులు కమాన్ పూర్ మండలం నుండి రక్త దానం చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ,పెద్దపెల్లి జిల్లా మాజి అధ్యక్షులు చెందుపట్ల సునీల్ రెడ్డి చల్ల నారాయణరెడ్డి పెద్దపెల్లి జిల్లా ఉపాధ్యక్షులు మచ్చగిరి రాము మట్ట శంకర్ వడ్లకొండ తిరుపతి జంగపల్లి అజయ్ మల్లారపు అరుణ్ కుమార్ పంతకాని విశ్వతేజ ఇరువురాల భానుచందర్ పిల్లి చంద్రయ్య పిడుగు రమేష్ గట్టు శ్రీనివాస్ జంగపల్లి సారయ్య ఆసం శ్రీనివాస్ జంగపల్లి శ్రీనివాస్ మండల సంతోష్ బట్టి వంశీ కాంపెల్లి శరత్ ఆరెల్లి రాజు తదితరులు హాజరయ్యారు.

# మురుగు కాలువలు వెంట వెంట శుభ్రపరచాలి



**చురకలు ప్రతినిధి కమాన్పూర్ సెప్టెంబర్ 24 :** కమాన్పూర్ మండలం లోని ప్రతి గ్రామంలో వెంటవెంటనే మురికి కాల్వలను శుభ్రపరచాలని ఇన్చార్జి ఎంపిఓ అల్వాల మారుతి అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని కార్యాలయంలో ఆయన గ్రామ కార్యదర్శులు మరియు కారోబార్లచే ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో పారిశుద్ధ్యం లోపించకుండా చూడాలని అలాగే ఎప్పటికప్పుడు దోమల నివారణకు పాగింగ్ చేయాలని అన్నారు. త్రాగునీటి సమస్య లేకుండా ఎక్కడైనా పైపులు లీకేజీ ఉన్నచో వెంటనే వాటికి మరమ్మతులు చేయించాలని అన్నారు. ప్రతి గ్రామంలో ఇంటి పన్ను 100 శాతం వసూలు చేయాలని కారోబార్లకు మరియు గ్రామ కార్యదర్శులను కోరారు. ప్రతి గ్రామ కార్యదర్శి తమ తమ గ్రామాల్లో విధుల్లో సక్రమంగా ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో కార్యదర్శులు అంబటి శంకర్ బచ్చల ప్రసాద్ జంజర్ల అమల ఆమీనా బాను ముల్మూరు తిరుపతి, ప్రవళి, కారో బార్లు రాచకొండ భీమరాజు, బర్ల భూమయ్య, మరల రమేష్, సతీష్, సాగర్ల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శివ కేశవస్వామి వారల కళ్యాణ వేడుకలు

### -భారీగా తరలి వచ్చిన భక్తులు నేతలు

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 24 :** ఏ ఒక్కరు ఊహించని విధంగా కానీ వినీ ఎరుగని రీతిలో ఎల్లారెడ్డిపే టమండలములోని అతి పురాతన ఆలయాలు అత్యంత సుందరంగా రూపు దిద్దుకొని బుధవారం శివ కేశవ స్వామి వారల కళ్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.స్వామి వార్ల కల్యాణ వేడుకలకు తిలకించుటకు గ్రామానికి చెందిన ఎందరెందరో ఎక్కడెక్కడో స్థిరపడ్డ వారందరూ భారీగా విరాళాలు అందించి స్వామి వార్ల కల్యాణ వేడుకలకు హాజరు కావడం,గ్రామానికి చెందిన అన్నివర్గాల ప్రజలు, మహిళలు అత్యధికంగా తరలి వచ్చారు. సోమ వారం నుండి బుధవారం వరకు మూడు రోజులుగా సాగుతున్న శివ కేశవ ఆలయాలలో స్వామి వార్ల వేడుకల మూడవ రోజైన బుధవారం శివ కేశవ ఆలయాలపై కుంభాభి శేఖాలు,ఉదయ కాల పూజలు, హెూమాలు,గర్తన్యాసం,రత్న , దాతు న్యాసములు, అనంతరం యంత్ర ప్రతిష్ఠ,తదనంతరం మూర్తి ప్రతిష్ఠ, మూర్తి స్థిరీకరణ,శాంతి ప్రతిష్ఠ హవానములు,కళన్యాసం,ప్రాణ ప్రతిష్ఠ,



మహాపూజ,జయాది హెూమం, నేత్రోన్మిలినం,బలిహరణ,స్వామి వార్ల కల్యాణ వేడుకలు మండప ఉద్వాసన, అవబృహ స్నానం తదితర కార్యక్రమా లన్నీ వేద పండితులు,ఆలయ పురోహి తులు,అర్చకుల నేతృత్వంలోఅంగరంగ వైభవంగా వైభవంగా సాగాయి.నేత్ర పర్వంగా సాగిన శివ కేశవ ఆలయాలు భక్తులతో కిక్కిరిసి పోయాయి. తమ గ్రామం,తమ దైవం కల్యాణ వేడుకలలో పాల్గొనాలని గ్రామంనుండి ఎన్నో ఏళ్ల క్రితం పట్టణాలు,పల్లెలకు వలస వెళ్లినవారందరూ శివ కేశవ స్వామి వార్ల కల్యాణ వేడుకలు తిలకించుటకు తరలి రావడం,ఒకరినొకరు ఆత్మీయంగా ఆలింగనం చేసుకొని ప్రేమగా మాట్లాడుకోవడం చూసిన వారందరికీ సంతోషాన్ని కలిగించింది.మేమెక్కడా జీవించినా వున్నవూరు ,కన్న వూరిపై ప్రేమ పోలేదని నిరూపించారు

బొప్పాపూర్ గ్రామస్థులు.గ్రామాన్ని వదిలి ఉద్యోగ రీత్యా ,ఉపాధి నిమిత్తం,జీవనోపాధికి హైద్రాబాద్, కరీంనగర్ ,కామారెడ్డి,సిరిసిల్ల, నిజామాబాద్‌లాంటి పట్టణాలకే కాకుండా మరెక్కడెక్కడి కి వెళ్ళిన గ్రామానికి చెందిన ముప్పవరం వంశస్థులు,మార్పు వంశస్థులు,లక్కిరెడ్డి వంశస్థులు,గౌడ కులస్తులు,గంగ పుత్ర కులస్తులు, వైశ్యులు ,మున్నూరు కాపు కులస్తులు,రెడ్డి కులస్థుల తో పాటు పలు వర్గాల గ్రామస్థులందరూ తమ గ్రామ దైవాలను దర్శించుటకు దండులా కదలి వచ్చి శివ కేశవ కళ్యాణ వేడుకలు తిలకించి,స్వామి వార్లను దర్శించి తరించారు.శివ కేశవ స్వాముల కల్యాణ వేడుకలలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట అగయ్య తో పాటు పార్టీ నాయకులు కార్యకర్తలు,బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు రెడ్డ బోయిన

గోపి తోపాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు,కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాట నర్సయ్య తో పాటు పార్టీ నాయకులు,కార్యకర్తలు భారీగా తరలి వచ్చి స్వామి వార్లను దర్శించు కున్నారు.ప్రాచీన శివ కేశవ ఆలయాల అభివృద్ధిలో,మూడురోజుల పాటు నిర్వహించిన ఉత్స వాలను విజయ వంతం చేయుటలో ఆలయ కమిటీ,భక్త బృందం చేసిన కృషి శ్రమ అనిర్వచ నీయం.స్వామి వార్ల కల్యాణ వేడుకలకు అధిక సంఖ్యలో భక్తులు పస్తే మట్టెలు,నగదు,ఓడిభియ్యం,కట్న కానుకలు సమర్పించి తమ గ్రామ దైవం పై వున్న భక్తిని చాటుకున్నారు. మూడు రోజుల పాటు శివ కేశవ స్వామి వార్ల ఆలయాలలో వేడుకలను నిర్విఘ్నంగా పూర్తి చేయుటలో గ్రామానికి చెందిన పురోహితులు బ్రహ్మ శ్రీ రాచర్ల విశ్వనాథ శర్మ , రాచర్ల శ్రీనివాస్ శర్మ,దత్తు శర్మ లతో పాటు పలువురు పురోహితులు,అర్చకులు కొండపాక శ్రీనివాస చార్యులు,శ్రీదర్ చార్యులు ఆయా కుటుంబాల కుటుంబ సభ్యులు విశ్రాంతి లేకుండా శ్రమించి అందరి మన్ననలు అనుకున్నారు.శివ కేశవ స్వామి వార్ల కృపా కటాక్షాలు సర్వ జనుల పై వుండాలని ఆలయ పురోహితులు,అర్చకులు ఆశీర్వచనాలు ఇచ్చారు.

# బండిని సన్మానించిన కవ్వంపల్లి

**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ సెప్టెంబర్ 24 :** చొక్కారావుపల్లి - ఖాజీపూర్ గ్రామాల మధ్య గల మానేరు వాగుపై వంతెన నిర్మాణానికి కేంద్రం నుంచి నిధులు మంజూరు చేయించిన కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సన్మానించారు. బుధవారం ఆయన పార్టీశ్రేణులతో కలిసి కరీంనగర్ లోని కేంద్ర మంత్రి నివాసానికి వెళ్లి బండి సంజయ్ కుమార్ కు శాలువా కప్పి సన్మానించారు. నిధులు మంజూరు



చేయించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ వంతెన నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరుకు చేసిన కృషి శ్లాఘనీయమని బండిని కొనియాడారు. నిధుల మంజూరుతో ఏళ్ల నాటి వంతెన కల సాకారం కానున్నదని ఆయన పేర్కొన్నారు. నిధుల మంజూరుతో ఆ ప్రాంత ప్రజలు సంతోషంగా ఉన్నారని ఆయన చెప్పారు. అనంతరం కరీంనగర్ చైతన్యపురిలోని మహాశక్తి ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్ పర్సన్ బండ్రు శోభారాణి, గన్నేరువరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, పార్టీ నాయకులు బండారి రమేశ్,మోరపల్లి రమణారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కుంట రాజేందర్ రెడ్డి, శ్రీగిరి రంగారావు, మామిడి అనిల్ కుమార్, చింతల లక్ష్మారెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, కొత్త తిరుపతిరెడ్డి, ఆకుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# శ్రమకు తగ్గ ఫలితమే ఈ అవార్డు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 24 :** హెల్పింగ్ హాండ్స్ సతీష్ కు శ్రమ కు తగ్గ ఫలితమే ఈ అవార్డు అని కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ అన్నారు. ఈ మేరకు ఆయనను తోటి మిత్రులు హెల్పింగ్ హాండ్ సభ్యులు బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ చేతుల మీదుగాఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏదైనా ఆపద వచ్చినచో నేనున్నాను అంటూ ముందుకు వచ్చే సతీష్ కు అవార్డు రావడం హర్షనీయమని పేర్కొన్నారు.



ఎవరికి ఆపద వచ్చినా తాను ముందుగా స్పందించి తమ హెల్పింగ్ హాండ్స్ లో ముందుగా తాను తన వంతుగా డబ్బులు వేసిన అనంతరం ప్రతి ఒక్కరికి సమాచారం ఇచ్చి వారిచే డబ్బులు జమ చేసి ఆపదలో ఉన్నవారికి అందజేయడం ఆపద్బాంధవుడు అని పేర్కొన్నారు. సతీష్ అలాగే రానున్న రోజుల్లో మరింత సేవలు చేయాలని వారు కొనియాడారు. ఇతనికి ఎన్ని అవార్డులు వచ్చినా ఇతని కష్టానికి అవార్డులు తక్కువే అని ఆయన పేర్కొన్నారు. అలాగే సామ్రాట్ రాజేష్ మరియు పెన్నును అందజేశారు. ఈ కార్యక్రమంలో నగునూరి నరసయ్య గౌడ్, గీసగోని శ్రీనివాస్ గౌడ్, సయ్యద్ జాకీర్, డొంకెన విజయ్ నారగోని ప్రశాంత్ గౌడ్ సయ్యద్ నజీబ్,సాన సురేష్ కురుమ కల్వల సతీష్ ( తమ్ముడు) కీర్తి పూర్ణచందర్ ,నారగోని సరిత, ఎండి అజ్గర్, దయ్యాల రాజు, డి రమేష్, ఈరగోని సాయి, సీనియర్ జర్నలిస్టులు జబ్బర్ ఖాన్ ఆరేపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్ వైద్య శిబిరం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 24 :** ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి ప్రభుత్వ వైద్య సబ్ సెంటర్లో స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్ వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగినది.ఇట్టి శిభిరానికి జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత,డాక్టర్ నయిమాలు సందర్శించారు.ఇట్టి శిబిరంలో పిల్లల డాక్టర్ ఓంకార్ పిల్లలు 22 మంది మహిళలు 37,మగవారు 11 మందికి వైద్య పరీక్షలు చేసి తగిన మందులు ఇవ్వడం జరిగినది.ఇందులో భాగంగా వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రమాదమని తెలిసిన ప్రయాణం చేస్తున్న ప్రయాణికులు

### -చోద్యం చూస్తున్న వెహికిల్ ఇన్స్పెక్టర్, పోలీసులు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 24 :** ప్రమాదమని తెలిసిన ప్రయాణికులు ప్రయాణం చేస్తున్నప్పటికీ వెహికిల్ ఇన్స్పెక్టర్లు పోలీసులు చోద్యం చూస్తున్నారు.ప్యాసింజర్ ఆటోలల్లో ,ట్రాలీ ఆటోలల్లో ,గూడ్స్ వెహికల్లో పరిమితి కి మించి ప్రమాదమని తెలిసినా ఎల్లారెడ్డిపేట నుండి వీర్నపల్లి మరిమడ్ల రూట్లో, వీర్నపల్లి నుండి మద్దిమల్ల రూట్లో, రాచర్ల బొప్పాపూర్ మల్లారెడ్డిపేట రూట్లో, రాచర్ల గొల్లపల్లి అల్మాస్పూర్ రూట్‌లో ఎల్లారెడ్డిపేట నుండి సిరిసిల్ల రూట్‌లో ప్రయాణం చేస్తున్నారు.పోలీసులు వెహికల్ ఇన్స్పెక్టర్లు చేతులు కాలిన తర్వాత ఆకుల పట్టిన చందంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి.ఈ రూట్‌లో వీరి పరిధిలో ప్రమాదాలు జరిగితే గాని వీరు చర్యలు తీసుకునేటట్లు లేరని పలువురు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా వెహికల్ ఇన్స్పెక్టర్లు పోలీసులు పరిమితికి మించి ప్రయాణికులను తీసుకువెళుతున్న వాహన యజమానులపై చర్యలు తీసుకున్న ట్లయితే ప్రమాదాలు తగ్గే అవకాశాలు ఉన్నాయని పలువురు అంటున్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### -కమాన్‌పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 24 :** యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి అని కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ అన్నారు.బుధవారం అంబేద్కర్ కూడలిలో వివిధ అంశాలపై ఆయన అవగాహన సదస్సు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు సైబర్ చోరీలు బాగా జరుగుతున్నాయని మీరు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. వేరే వారు ఎవరైనా ఓటీపీ అడిగితే ఓటిపి చెప్పకూడదని దీంతో ఓటీపీ చెపితే నష్టపోతారని అన్నారు. గ్రామాల్లో యువత గంజాయితో పెడదారిన పడుతుందని వారి తల్లిదండ్రులు ముందస్తు పిల్లలను హెచ్చరించాలని అన్నారు. గ్రామాల్లో ఎవరైనా అపరిచిత వ్యక్తులు కనిపిస్తే నేరుగా పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఖలీల్ ఖాన్ సిబ్బంది జంగిలి రమేష్, నారగోని సతీష్ గీసగోని శ్రీనివాస్, జాకీర్, ప్రశాంత్, నజీబ్, నగునూరి నరసయ్య గౌడ్, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 30వ తేదీలోపు లోపు కమీషన్ డబ్బులు వేస్తాం

## -సివిల్ సప్లయ్ కమీషనర్



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 24 :** రేషన్ డీలర్లకు సంబంధించిన రాష్ట్ర కమీషన్ డబ్బుల ను ఎటువంటి బకాయిలు లేకుండా ఆగస్ట్ నెల వరకు డీలర్ల ఖాతాలలో జమచేశామని..కేంద్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నూతనంగా ప్రవేశపెట్టిన ప్రత్యేక సాఫ్ట్వేర్ యొక్క సాంకేతిక కారణాల వలన కేంద్ర కమీషన్ డబ్బులను డీలర్ల ఖాతాలలో వేయడం ఆలస్యమైందని, ఈనెల 30వ తారీఖు లోపు ఇట్టి కమీషన్ డబ్బులను డీలర్ల ఖాతాలలో వేయటం జరుగుతుందని తెలంగాణ సివిల్ సప్లయ్ కమీషనర్ డిఎస్.చౌహాన్ తెలిపారు.రానున్న ముఖ్య పండుగల నేపథ్యంలో డీలర్ల ఆర్థిక ఇబ్బందులను గుర్తించి వెంటనే డీలర్లకు కమీషన్ డబ్బులను ఇప్పిం చాలని కోరుతూ కమీషనర్ ద్వారా తీసుకున్న అపాయింట్మెంట్ మేరకు ఈరోజు తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు బత్తుల రమేష్ బాబు మరియు కార్యవర్గం సివిల్ సప్లయ్ భవన్ కార్యాలయం నకు ఉదయం వెళ్లిన నేపథ్యంలో కమీషనర్ గారు సెక్రటేరియట్ లోస్టేట్ ఫైనాన్స్ సెక్రటరీతో సివిల్ సప్లయ్ అధికారులతో ఉదయం12 గం.ల నుండి సాయంత్రం 5 గం.ల వరకు అత్యవసర సమావేశం నిర్వహించారు.ఉదయం 12 గం. ల నుండి సాయంత్రం 4 గం.ల వరకు కమీషనర్ కొరకు బత్తుల రమేష్ బాబు సివిల్ సప్లయ్ కార్యాలయం లో వెయిట్ చేసిన మేరకు మార్కెటింగ్ జిఎం రాజేందర్ సర్ కలువడం జరిగింది. అనంతరం జిఎం సూచన మేరకు డిప్యూటీ కమీషనర్(ఫైనాన్స్)లక్ష్మి భవాని కలువగా కమీషనర్ సమాచారాన్ని రమేష్బాబుకు అందిస్తూ...తప్పకుండా 30వ తేదీ లోపు కేంద్ర కమీషన్ డబ్బులను డీలర్ల ఖాతాలలో వేస్తామని ఈ సందర్భంగా హామీ ఇవ్వడం జరిగింది.కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెడ్డిమల్ల హన్మాండ్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ పులిమామిడి సువర్ణ-లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు పోతరాజు రమేష్,జాయింట్ సెక్రెటరీ తోట సమ్మయ్య, ఎలుగని భాను చందర్, కార్యవర్గ ప్రతినిధి వెంకన్న తదితరులు పాల్గొనడం జరిగింది.

# నేడు మంత్రి శ్రీధర్‌బాబు నియోజకవర్గంలో పర్యటన



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 24 :** రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గురువారం మంథని నియోజక వర్గంలో పర్యటించనున్నట్లు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం మంత్రి వ్యక్తిగత సహాయకులు ఆకుల కిరణ్ తెలిపారు. నియోజకవర్గంలోని కాటారం మండల కేంద్రంలో గల బిఎల్ఎం గార్డెన్ లో కాటారం మహాముత్తారం పలిమెల ,మహదేవ్ పూర్, మల్హర్ రావు, గ్రామాలలో ని ఇందిరమ్మ 300 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ గృహాల మంజూరి పత్రాలను అందజేయనున్నారు.దీంతోపాటు 50 సీఎంఆర్ఎఫ్ 90 కళ్యాణ లక్ష్మి చెక్కులను మంత్రి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేయ నున్నారు. చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ వారి పోషణ్ మహా మాసం అంగన్వాడీ లబ్ధిదారులకు నిర్వహించే కార్యక్రమంలో సైతం పాల్గొంటారని పేర్కొన్నారు.

# భారీ వర్షానికి కూలిన ఇల్లు.. తప్పిన ఘోర ప్రమాదం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 24 :** పాలకుర్తి మండలంలో మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి పుట్నూర్ గ్రామానికి చెందిన రావుల పున్నం ఇల్లు కూలింది.ఇంట్లో ఉన్న కుటుంబ సభ్యులు ఆ గోడ పక్కనే నిద్రిస్తున్న సమయంలో కూలిన గోడ బయటి వైపు పడడంతో ప్రాణాపాయం తప్పింది.రావుల పున్నం గ్రామపంచాయితీ సఫై కార్మికుడిగా పని చేస్తున్నాడు. ఇల్లు శిథిలావస్థలో ఉన్నదని గృహం కోసం ఆర్జీలు పెట్టుకున్నప్పటికీ రాలేదని బాధితుడు వాపోతున్నాడు.అకస్మికంగా తన ఇల్లు కూలిపోవడంతో ప్రభుత్వ అధికారులు,గౌరవ ఎమ్మెల్యే గారు స్పందించి ఇందిరమ్మ ఇల్లు, ఆర్థికసహాయం అందించాలని బాధితుడు కోరుతున్నారు.

# ఉద్యోగ విరమణ పొందనున్న జి.ఎంకు ఆత్మీయ సన్మానం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 24 :** ఉద్యోగ విరమణ పొందనున్న జిఎం కు ఆర్ జి త్రీ జి ఎం ఆధ్వర్యంలో రామగిరి మండలం సెంటినరీకాలనీ ఆర్ జి 3 కార్యాల యంలో జిఎంఘనంగా సన్మానించారు. బుధవారం జి.ఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో భాగంగా ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ పొందనున్న కార్పొరేట్ వర్క్ షాప్స్, ఎనర్జీ మేనేజ్మెంట్ విభాగం జనరల్ మేనేజర్ ఫిట్జరాల్డ్ జేసురత్నం ని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, ఏరియాలోని వివిధ గనులు,విభాగాధి పతులతో కలిసి సన్మానించారు.ఈ సందర్భంగా జిఎం లు మాట్లాడుతూ ఫిట్జరాల్డ్ జేసురత్నం సింగరేణి సంస్థలో 38 సంవత్సరాల పాటు వివిధ ఏరియాలలో,వివిధ గనులు, విభాగాల లో,వివిధ హోదాలలో విధేయతతో, అంకితభావంతో అందించిన సేవలు అందరికీ ఆదర్శమన్నారు.పలు సంస్కరణలు చేపట్టి ఉన్నతాధికారుల మన్ననలు పొందారన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్లు వై.వి.శేఖరబాబు, కె.యాదయ్య, ఎస్వోటుజిఎం బండి సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్లు సి.హెచ్.వెంకట రమణ, ప్రవీణ్ వి ఫాటింగ్, విభాగాధిపతులు రాజారెడ్డి, బి.సుదర్శనం, ఐలయ్య, షబ్బీరుద్దీన్, రాజేశ్వరి, మేఘన, మనోజ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను కలిసిన ఐజేయు నాయకులు



చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 24 :

పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ను పలువురు టీయూడబ్ల్యూజే(ఐజేయు) నాయకులు బుధవారం కలిశారు. పెద్దపల్లి జిల్లాలోని సుల్తానాబాద్, గోదావరిఖని, పాలకుర్తి, అంతర్గాం, ముత్తారం తదితర ప్రాంతాల్లో పనిచేస్తున్న వివిధ పత్రికల జర్నలిస్టులు వివిధ అంశాలపై రాసిన కథనాలపై గత నెల రోజులుగా జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి జారీ చేస్తున్న నోటీసులపై టి యు డబ్ల్యు జిల్లా శాఖ తీవ్రంగా పరిగణించింది. ఈ విషయమై బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ని రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్ గౌడ్, జిల్లా అధ్యక్షులు మల్లవరపుల వంశీ విద్యానంద్, జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణదాసు అశోక్, జిల్లా సహాయ కార్యదర్శి ఎండి గౌస్ బాషా, ఎథిక్స్ కమిటీ జిల్లా కన్వీనర్ పోతరాజు సమ్మయ్య, తదితరులు కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో పనిచేస్తున్న పలువురు జర్నలిస్టులకు వివిధ అంశాలపై రాసిన వార్తలపై డిపిఆర్ఓ ద్వారా నోటీసులు జారీ చేయడాన్ని దృష్టికి తీసుకువెళ్లారు. జర్నలిస్టులకు డిపిఆర్ఓ ద్వారా వాళ్ళు రాసే వార్తలు, కథనాలపై నోటీసులు జారీ చేసే విధానం గతంలో ఎన్నడు లేదని, కానీ ప్రస్తుతం జారీ చేస్తున్న నోటీసుల వల్ల జర్నలిస్టుల మనోభావాలు దెబ్బతింటున్నాయని కలెక్టర్ దృష్టికి టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ప్రతినిధులు తీసుకువెళ్లారు. దీనిపై జిల్లా కలెక్టర్ గారు సానుకూలంగా స్పందించారు. సమాచార లోపం వల్ల నోటీసులు పంపడం జరిగిందని, నోటీసులపై జర్నలిస్టులు ఎవరు వివరణ ఇవ్వాల్సిన అవసరం లేదని కలెక్టర్ గారు స్పష్టం చేశారు. ఈ విషయంలో జర్నలిస్టులు ఎవరూ ఆందోళన చెందవద్దన్నారు. అలాగే ఈ సందర్భంగా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేయాలని కోరగా సానుకూలంగా స్పందించారు. దసరా పండుగ తర్వాత జర్నలిస్టులతో సమావేశాన్ని నిర్వహించాలని కోరగా అందుకు జిల్లా కలెక్టర్ సానుకూలత వ్యక్తం చేశారు.

# గిద్ద చెరువు మత్తడి దుముకుతుంది

## -ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఊటబావిగా ప్రజలకు ఉపయోగపడుతున్న గిద్ద చెరువు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 24 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని గిద్ద చెరువు నిండుకుండ లా నీటితో నిండిపోయి మత్తడి దుముకుతుంది,దీంతో అయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు సింగసముద్రం పూర్తిగా నిండిపోయి మత్తడి దూకడంతో అట్టి నీటితో జక్కుల చెరువు పూర్తిగా నిండిపోయి అలుగు దూకడంతో వాటి నీటితో సంఘం చెరువు నిండుకొని గిద్ద చెరువు లోకి రావడం గిద్ద చెరువు పూర్తిగా నీటితో నిండిపోయి నిండుకుండలా మారి మత్తడి దూకుతుంది.గిద్ద చెరువు కు ఎలాంటి నీటిపారుకాలు లేనప్పటికీ గిద్ద చెరువు ఎల్లారెడ్డిపేట దుమాల రాగట్లపల్లి నారాయణపురం గ్రామాల లోని బోరుబావులకు వ్యవసాయ బావులకు వ్యవసాయ బోరుబావులకు ఎంతగానో ఊట చెరువుల ఉపయోగ పడుతుందని ఈసారి కూడా తమ బోరు బావులకు వ్యవసాయ బావులకు వ్యవసాయ బోరుబావులకు డోకా లేదని ఆయా గ్రామాల రైతులతో పాటు గంగపుత్రులు తమకు చేపల పెంపకానికి డోకా లేదని వారు కూడా సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ప్రతి ఏటా కట్ట మైసమ్మ తల్లి దయ వల్ల గిద్ద చెరువు నిండుకుండలా నిండి ఊట బావిలా ఉపయోగపడుతున్నందున ఆయకట్టు రైతులు కమిటీ ఆధ్వర్యంలో కట్ట మైసమ్మ తల్లికి ప్రతి ఏటా పండుగా చేసినట్టు ఇటీవల ఘనంగా పండుగ నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు.

# కరీంనగర్ టౌన్ డివిజన్ కార్యాలయం తనిఖీ చేసిన సిపి

**చురకలు క్రైమ్ ప్రతినిధి, కరీంనగర్, సెప్టెంబర్ 24 :**

కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని టౌన్ డివిజన్ ఏసీపీ కార్యాలయాన్ని బుధవారంనాడు కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం ఐపీఎస్ సందర్శించారు. కార్యాలయంలో గల పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. అర్బన్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాల న్నారు.రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనిం చాలన్నారు.ప్రతి నెల వారికి సంబం దించిన నూతన సమాచారం ఎప్పటి కప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు.సైబర్ నేరాల సంఖ్య రోజురోజుకీ




పెరుగుతున్నందున, వాటి బారిన పడకుండా ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు.పెండింగ్ వారెంట్ల అమలు చేయాలన్నారు.రోడ్డు ప్రమా దాలపై చర్చించారు.తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను బ్లాక్ హెూల్స్ గా గుర్తించి, రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలన్నారు. గంజాయి రవాణా,అక్రమ ఇసుక రవాణా మరియు పి.డి.ఎస్. బియ్యం, పేకాట స్థావరాలను గుర్తించి ఆడేవారిని పట్టుకోవడం,వంటి వాటిని గుర్తించి తగిన కేసులు నమోదు చేసి,వాటిపై ఉక్కుపాదం మోపాలన్నారు.ఈ కార్యక్రమంలో టౌన్ ఏసీపీ వెంకటస్వామి,ఇన్స్పెక్టర్లు వన్ టౌన్ రామ్ చందర్ రావు,టూ టౌన్ ఇన్స్పెక్టర్ సృజన్ రెడ్డి,త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ జాన్ రెడ్డి,ఉమెన్ పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీలతతో పాటు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## పేదోడి స్వంత ఇంటి కళను

# నెరవేర్చడమే ప్రభుత్వ ధ్యేయం



**-రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్**

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, సెప్టెంబర్ 24 :** రాష్ట్రంలో ప్రతి పేదోడి సొంత ఇంటికలను నెరవేర్చడమే ప్రభుత్వ ఉద్దేశమని రాష్ట్రఎస్సీ, ఎస్టీ, మైనారిటీ,వికలాంగుల సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ స్పష్టం చేశారు.జగిత్యాల జిల్లాఎండపల్లి మండలం ముంజంపల్లి,మారే డుపల్లి గ్రామాల్లో బుధవారం అర్హులైన నిరుపేద లబ్ధిదారుల కు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను మంత్రి అందజేసారు. మారేడుపల్లిల14మంది, ముంజంపెల్లి లో 15 మంది లబ్ధిదారు లకు ఇళ్ళ మంజురి పత్రాలను అందజేశారు.అర్హులైన ప్రతి లబ్ధి దారులకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని,మొదటి విడతలో ఇల్లు మంజూరు కాని వారుఅధైర్యపడాల్సిన అవసరం లేదని,ఎంత మంది అర్హులు ఉంటే అంతమందికి విడతల వారిగా ఇళ్లను మంజూరు చేయనున్నట్లు మంత్రి స్పష్టం చేశారు.ఇంటినిర్మాణానికి ప్రభుత్వం అందజేసే 5 లక్షల నిధులను దశల వారిగా లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని, పేదల సంక్షేమంతోపాటు రాష్ట్ర అభివృద్దే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు వెలుతుందనిమంత్రి అడ్లూరి పేర్కొన్నారు.ఈ కార్యక్ర మంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టి, శైలెందర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర అభివృద్ధి పై కాంగ్రెస్ పార్టికి చిత్తశుద్ధి లేదు

**-సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ కార్యక్రమంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**

**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ (24) :**

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి పై కాంగ్రెస్ పార్టికి చిత్తశుద్ధి లేదని జగిత్యాల జిల్లా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. బుధవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని రైతు వేదికలో మండలం లోని అయాగ్రామల లబ్ధిదారులకు మంజూరు అయిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు 21 మందికి రుపాయలు 5 లక్షల 10వేల చెక్కులను స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారుల కు పంపిణీ చేశారు.అనతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి పైన కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదన్నారు. రైతులకు ఎప్పుడూ తోడుగా నిలిచేది



బీఆర్ఎస్ పార్టీ మాత్రమే అని, రైతులకు యూరియా కొరత రాకుండా చూసిన పార్టీ బిఆర్ ఎస్ అని, కాంగ్రెస్ పార్టీకి మాత్రం కొత్త ఆలోచనలు రావన్నారు .రైతుల కోసం, పేదల కోసం ఏదైనా చేయాలనే తపన వాళ్లలో లేదని గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో పెంచిన బీడీ కార్మికుల పెన్షన్, ప్రారంభించిన రైతు బంధు, రైతు భీమా,కల్యాణలక్ష్మి వంటి పథకాలను గుర్తుచేస్తూ,ప్రతి కుటుంబానికి మేలు జరిగేలా పనిచేశామని,కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో అలాంటి నూతన పథకాలు ఎక్కడ కనిపించడం లేదని వ్యాఖ్యా నించారు.రాష్ట్ర ఆదాయాన్ని పెంచడం లో బీఆర్ఎస్ చేసిన కృషిని వివరిం చారు.కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యే సమయంలో రాష్ట్ర ఆదాయం నెలకు కేవలం 4వేల కోట్లు మాత్రమే ఉండేదని ,కేసీఆర్ శ్రమతో దాన్ని 18వేల 5వందల కోట్లకు పెంచారని,అవినీతి లేకుండా,అభివృద్ధి దిశగా నడిపాంమ న్నారు.కాంగ్రెస్ పాలనలో భూమి ధరలు పడిపోయాయి, రైతులు ఇబ్బందులు పడుతున్నారు అని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చాలా సార్లు రైతు బంధు ఇచ్చిందని,కాంగ్రెస్ ప్రభుత్వం లాగా ఎప్పుడు గొప్పలు చెప్పుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం 3 సార్లు రైతుబంధు ఎగవేసి, ఒకసారి ఇచ్చి గొప్పలు చెప్పుకున్నారన్నారు.రైతుల పట్ల నిర్లక్ష్యం అని మండిపడ్డారు.ప్రజల కోసం,రైతుల కోసం నిజమైన శ్రేయస్సు సాధించేది కేవలం బీఆర్ఎస్ పార్టీ మాత్రమే అని పేదల కన్నీళ్లు తుడిచేది,రాష్ట్రానికి దిశా,నిర్దెశం చూపగల సామర్థ్యం ఉన్న ఏకైక పార్టీ బీఆర్ఎస్అని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు.ఈకార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ నోముల లక్ష్మరెడ్డి,బిఆర్ ఎస్ పార్టీ నాయకులు ఎలాల దశరథ్ రెడ్డి,సంఘం సాగర్,ఎలేటి చిన్న రెడ్డి, జాజల జగన్ రావు,సున్నం సత్యం,అసతి పెద్ద రాజం,జిలాల పవన్,దోంతుల తుక్కరాం,కోప్పెల శ్రీనివాస్,నేమురి నరేష్,కాటిపెళ్ళి శ్రీనివాస్,ఇల్లసారపు కళవతి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియల్లో పాల్గొన్న

# ఎంపీ గడ్డం వంశీకృష్ణ



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 24 :** పెద్దపల్లి జిల్లా గోదావరిఖని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కామ విజయ్ తండ్రి రాజలింగు అంత్యక్రియల్లో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పాల్గొన్నారు. రాజలింగు గత కొంతకాలంగా అనారో గ్యంతో ఉంటూ బుధవారం మృతి చెందారు. బుధవారం గోదావరి నది ఒడ్డున జరిగిన అంత్యక్రియల్లో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పాల్గొన్నారు. ఎంపీ రాజలింగు మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ నాయకుడు కామ విజయ్‌ను పరామర్శించి ధైర్యం చెప్పారు. కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎంపీ వెంట పిసిసి సభ్యులు రఘునాథ్ రెడ్డి, స్థానిక నాయకులు పి. మల్లికార్జున్, కల్వల సంజీవ్, నరేందర్ రెడ్డి, జావెద్ తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తుంది

**-జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 24 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అన్నారు. బుధవారం పట్టణంలోని మాతాశిశు సంరక్షణ కేంద్రంలో జిల్లా వైద్యారోగ్యశాఖ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఓమెగా, సుశ్రుత క్యాన్సర్ ప్రైవేట్ ఆసుపత్రుల ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షల కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్. లతతో కలిసి ఎమ్మెల్యే



డా.సంజయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందని, ఆరోగ్యం కోసం ప్రతి జిల్లా కేంద్రంలో క్యాన్సర్ పేషెంట్ల కోసం పది బెడ్లను కీమోథెరఫీ చికిత్స నిమిత్తం కేటాయించిందన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ బి.ఎస్. లత మాట్లాడుతూ క్యాన్సర్ను త్వరగా గుర్తించేందుకు ఎన్నో రకాల పరీక్షలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డా.ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ సుశ్రుత, ఓమెగా ఆసుపత్రుల వైద్యులు డా.రణదీప్ రెడ్డి ఈ కార్యక్రమానికి హజరు కావడం సంతోషమని, ప్రజలు వీరి సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్, ఆసుపత్రి సూపరింటేండ్ డాక్టర్ కృష్ణమూర్తి, ఆర్ఎంవోలు డాక్టర్ సుమన్, డాక్టర్ గీతిక, డాక్టర్ ఏ శ్రీనివాస్,ఎస్పిడీ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అర్చన, ఇండియన్ రెడ్ క్రాస్ మరియు రోటరీ క్లబ్ అధ్యక్షులు మంచాల కృష్ణ, వైద్యాధికారులు, డీపీఓ రవీందర్, సిబ్బంది పాల్గొన్నారు.